అసాంఘిక శక్తుల కట్టడికి కృషి

శ్రీరాంపూర్, ఆగస్టు 12: ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు అసాంఘిక శక్తులను కట్టడికి కృషి చేస్తామని శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కృష్ణకాలనీలో పోలీస్ నైట్‌హాల్ట్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. యువత మత్తు పదార్థల జోలికి వెళ్లవద్దన్నారు. సింగరేణి క్వార్టర్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

కోర్టులో క్రీడా పోటీలు ప్రారంభం


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న జడ్జి

లక్సెట్టిపేటరూరల్, ఆగస్టు 12: స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా లక్సెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్యారం, చెస్ క్రీడా పోటీలను జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి క్యారమ్ ఆడారు. న్యాయవాదులు ప్రతీరోజు వృత్తిలో ఒత్తిడికి గురవుతుంటారని, అవకాశం ఉన్నప్పుడు క్రీడలు ఆడితే ఉపశమనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కారుకూరి సురేందర్, రవీందర్, నళినీకాంత్, ప్రదీప్‌కుమార్, సత్యగౌడ్, సుమన్, గణేష్, వినీత తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రమేష్

ఏసీసీ, ఆగస్టు 12 : తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కనపర్తి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా పనిచేస్తున్న కనపర్తి రమేష్‌ను రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ గోనె శ్యాంసుందర్‌రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాజలింగు, రమేష్‌రెడ్డిలను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్, శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో హ్యాండ్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

నియామకం

బెల్లంపల్లి, ఆగస్టు 12: భవన నిర్మాణ వాణిజ్య పరిశ్రమ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బెల్లంపల్లికి చెందిన కాశీ సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం హైద్రాబాద్ లోని కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు తాండూరి దేవేందర్ సతీష్‌కుమార్‌కు నియామక పత్రం అందించారు. భవన నిర్మాణ, పరిశ్రమల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సతీష్‌కుమార్ తెలిపారు.

పట్టాలెక్కని అభివృద్ధి

- నిర్మాణానికి నోచుకోని బైపాస్
- ప్రతిపాదనలకే పరిమితమైన ఆర్వోబీ
- సమీకృత మార్కెట్ భవనానికి కలిసిరాని ముహూర్తం
- మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించినా ముందుకు కదలని పనులు


అర్ధాంతరంగా నిలిచిన వంద ఫీట్ల బైపాస్ నిర్మాణం

మంచిర్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో అభివృద్ధి పట్టాలెక్కడం లేదు. పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పదేళ్లతో పోల్చితే పెద్దగా జరిగిన అభివృద్ధి ఏదీ లేదనే చెప్పాలి. 2016లో కొత్త జిల్లాలు ఏర్పడ్డ తరువాత పట్టణ పరిస్థితి ఎలా ఉందో... ప్రస్తుతం కూడా అలాగే ఉండటంతో ప్రజలు అసహనం చేస్తున్నారు. మున్సిపాలిటీలో ఎక్కడి పనులు అక్కడే పెండింగ్‌లో ఉండటం ఇక్కడి ప్రజలకు శాపంగా మారింది.

వంద ఫీట్ల రహదారికి మోక్షమెప్పుడో?

దినదినాభివృద్ధి చెందుతున్న మంచిర్యాల పట్టణంలో జనసంచారం కూడా అంతే వేగంగా వృద్ధి చెందుతోంది. రోడ్లపై వాహనాల రాకపోకలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దీనికి తోడు ట్రాఫిక్‌ను ప్రధాన రోడ్ల గుండా కాకుండా దారి మళ్లించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీనికి కారణం మాస్టర్ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేయవలసిన బైపాస్ రోడ్ల నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండిపోవడమే. మాస్టర్ ప్లాన్ ప్రకారం జిల్లా కేంద్రం చుట్టూ నలువైపులా 200 ఫీట్ల వెడల్పుగల విశాలమైన బైపాస్ రోడ్లు నిర్మించాల్సి ఉంది. అయితే కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు ఎదురు కావడంతో రోడ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇప్పటికీ పట్టణంలోని వైశ్యభవన్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు ఒకే ఒక్క బైపాస్ రోడ్డు నిర్మాణం జరగడం విశేషం. దీంతోపాటు వెశ్య భవన్ నుంచి ఎల్ఐసీ కాలనీ మీదుగా గోదావరి రోడ్డు వరకు మరో బైపాస్ నిర్మాణం జరగాల్సి ఉండగా, భూ సేకరణ సమస్య కారణంగా అర్ధాంతరంగా నిలిచి పోయింది. అలాగే లక్ష్మీ టాకీస్ చౌరస్తా నుంచి రాముని చెరువు మీదుగా రైల్వే ట్రాక్ దాటుతూ శ్రీశ్రీ నగర్‌లోని జాతీయ రహదారి-63కి అనుసంధానం చేయవలసిన 100 ఫీట్ల బైపాస్ రోడ్డు నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు చొరవతో రోడ్డు నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ శాఖకు అప్పగిస్తూ మార్చిలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ రహదారి నిర్మాణం శ్రీశ్రీ నగర్ నుంచి ప్రారంభమై భూసేకరణ సమస్య వల్ల మధ్యలో నిలిచిపోయింది. ఈ రహదారి పూర్తయితే పట్టణంలో వాహనాల రద్దీ గణనీయంగా తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయి. గోదావరిఖని వైపు వెళ్లాల్సిన వాహనాలు బైపాస్ మీదుగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి. అయితే ఐదు నెలలు గడుస్తున్నా పనులు ముందుకు కదలడం లేదు.

ఐబీ కూడలి....అంబేద్కర్ చౌరస్తాగా మార్పు

జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల కూడలైన ఐబీ చౌరస్తా పేరును ఇక మీదట అంబేద్కర్ చౌరస్తాగా మార్పు చేయనున్నారు. చౌరస్తాలో 12 ఫీట్ల పొడవున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఉండటం, కుల సంఘాల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ పాలకవర్గం కూడలి పేరు మార్పిడికి తీర్మానం చేసింది. అయితే కూడలి పేరు మార్చేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కావడంతో సంబంధిత ఫైలును కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపేందుకు సభ్యులు తీర్మానం చేశారు. కౌన్సిల్ తీర్మానం చేసి ఐదు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ నుంచి అనుమతులు రాకపోవడంతో అధికారికంగా కూడలి పేరు మార్పు సాధ్యం కావడం లేదు. అయితే ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు ముందుకు సాగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిలిచిపోయిన ఆర్వోబీ పనులు

లక్ష్మీ టాకీస్ చౌరస్తా నుంచి రాముని చెరువుగా మీదుగా నిర్మించే 100 ఫీట్ల బైపాస్ రోడ్డుకు మధ్యలో అడ్డంగా సికింద్రాబాద్-న్యూ ఢిల్లీ ప్రధాన రైల్వే మార్గం ఉంది. ట్రాక్‌పై హైలెవల్ వంతెన నిర్మిస్తేనే రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోతాయి. రైల్వేట్రాక్‌పై వంతెన నిర్మాణాన్ని ఆర్అండ్‌బీ శాఖకు అప్పగిస్తూ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసినందున రహదారి నిర్మాణానికి మార్గం సుగమం అయింది. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించకపోవడంతో ఆ పనులకు మోక్షం కలగడం లేదు. ఫలితంగా దశాబ్దాల నాటి సమస్యే తిరిగి పునరావృతం అవుతోంది.

ముందుకు కదలని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు


ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించాల్సిన స్థలం

మంచిర్యాల పట్టణంలో ప్రధాన కూరగాయల మార్కెట్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఉంది. పట్టణ నలుమూలల ఉండే ప్రజలకు అందుబాటులో ఉండటంతో ప్రత్యేక నిధులు రూ. 6.61 కోట్లతో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వ హయాంలో ఆర్అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో నిర్మించతలపెట్టిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని అక్కడి నుంచి తొలగించి, కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో నిర్మించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించారు. ఆర్అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మించనున్నారు. ఆస్పత్రి నిర్మాణానికి స్థలం అప్పగించాలని ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. సమీకృత భవనం కోసం నిర్మించిన పిల్లర్లను తొలగించి, ఆ స్థానంలో ఆస్పత్రి నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే అనుమతులు లభించినందున త్వరలో టెండరింగ్ ప్రక్రియ పూర్తి చేసి, పనులు ప్రారంభించే అవకాశాలున్నాయి. దీంతో సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని ప్రస్తుత కూరగాయల మార్కెట్ సమీపంలో ప్రారంభించారు. అయితే పిల్లర్ల దశలోనే పనులు నిలిచిపోవడం గమనార్హం.

స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: స్వాతంత్ర వేడుకలను ఈ నెల 15న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణలతో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలన్నారు. పరేడ్ గ్రౌండ్‌లు ఏర్పాటు చేయాలని, ప్రొటోకాల్ ప్రకారం సీట్లు, వేదిక ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అభివృద్ధి పథకాల శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. అధికారులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కృషి చేయాలి

మహిళలు, యువతులు, బాలికల సంక్షేమం దిశగా అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమాధికారి స్వరూపరాణితో కలిసి సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సఖి వుమెన్ హబ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, గృహహింసలకు గురైన మహిళలు, యువతులు, బాలికలకు సఖి కేంద్రం ద్వారా ఆశ్రయం కల్పించి కౌన్సెలింగ్ ద్వారా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సఖి కేంద్రం ద్వారా అందించే సేవలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పిల్లల సంరక్షణ దిశగా బాల కార్మికులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఉమెన్ హబ్ ద్వారా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వారం రోజుల్లో అన్ని కార్యక్రమాల పూర్తి వివరాలతో నివేదికలు రూపొందించి అందించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడి ఆత్మహత్యాయత్నం


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవీన్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 12: మంచిర్యాల మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికుడు మాడుగుల నవీన్ అలియాస్ చింటు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తన ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను నవీన్ వివరించాడు. గత సంవత్సరం 5వ వార్డు కౌన్సిలర్ యూనియన్ అధ్యక్షులుగా సుదమల్ల హరికృష్ణ ఉన్న సమయంలో 22 మంది వయసు పైబడిన, అనారోగ్యం బారినపడిన వారి స్థానంలో వారి వారసులు పనిచేస్తున్నారని, వారి పేర్ల మార్పు కోసం జీవో జారీ కాగా రూ.50వేలు లంచం డిమాండ్ చేశాడన్నారు. దీంతో అందులో ఎనిమిది మంది డబ్బులను ఆయనకు అప్పజెప్పామని, దీనికి మధ్యవర్తిగా తనను వ్యవహరించమని చెప్పారని, ఆ కార్మికులంతా ఇచ్చిన డబ్బులను హరికృష్ణకు అప్పజెప్పానని చెప్పాడు. డబ్బులు తీసుకున్న హరికృష్ణ పని చేయకపోగా కాలం గడుపుతూ వచ్చాడని, దీంతో ఆ కార్మికులంతా తనను నిలదీశారన్నారు. దీంతో హరికృష్ణను అడుగగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తప్పక పని అవుతుందని దాటవేస్తూ వచ్చాడని తెలిపాడు. పని అవుతుందో...లేదోనని ఆందోళన చెందిన సదరు కార్మికులు తనను గట్టిగా నిలదీసి డబ్బులు ఎక్కడ ఉన్నాయని అడిగారన్నారు. ఈ విషయాన్ని మళ్లీ హరికృష్ణ దృష్టికి తీసుకువచ్చానని, ఇంతలోనే ప్రభుత్వం మారిందని, దీంతో ఆ డబ్బులు పెట్టిన 8మంది కార్మికులు బయటకు వచ్చి డబ్బులు పెట్టి మోసపోయామంటూ పేర్లను బహిర్గతం చేయగా పంచాయితీ జరిగిందని, ఇందులో డబ్బులు ఇచ్చిన వారందరికి డబ్బులు ఇస్తానని హరికృష్ణ ఒప్పుకున్నారని తెలిపాడు. అనంతరం తాను యూనియన్‌కు రాజీనామా చేశానని, డబ్బులు పెట్టిన బాధిత కార్మికులు నేరుగా హరికృష్ణకు ఫోన్ చేసి అడుగగా నవీన్‌కు నాకు ఎలాంటి సంబంధం లేదని, ఎవరికి డబ్బులు ఇవ్వనని చెప్పారన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యేను కలిసి మొర పెట్టుకున్నామని, ఇంతలోనే ఎనిమిది మంది బాధితులు తనను పని చేయకుండా ఆపారన్నారు. 20 రోజుల పాటు మళ్లీ ఎమ్మెల్యే చుట్టూ తిరిగామని, అయినా హరికృష్ణ దీనిపై స్పందించకుండా వాళ్లు ఎవరి దగ్గరికి వెళ్తారో వెళ్లినా డబ్బులు ఇచ్చేది లేదంటూ తేల్చిచెప్పాడన్నారు. దీంతో బాధితులమంతా కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా పట్టణ సీఐ తాము ఇచ్చిన ఫిర్యాదు తీసుకోకుండా మరుసటి రోజు హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదును తీసుకొని మధ్యవర్తిగా వ్యవరించిన తనపఐ కేసు ఫైల్ చేశారని తెలిపాడు. ఆదివారం కూడా తనపై పోలీస్ స్టేషన్ బ్లాక్ మేయిలింగ్ కేసు పెట్టించాడని, కౌన్సిలర్ వేధింపులు తాళలేకనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నవీన్ తెలిపాడు.

ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు

- సుదమల్ల హరికృష్ణ

ఉద్యోగాల పేరిట నేను ఎవరి దగ్గర డబ్బులు వసూలు చేయలేదు. కార్మికుల వద్ద డబ్బులు వసూలు చేసిన నవీన్ (చింటు)కు నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ డబ్బులను నాకు ఇచ్చినట్లు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొంతమంది ఈ నాటకానికి తెర లేపారు.

దొంగ పట్టా చేసుకున్నాడని ఆందోళన

- కలెక్టర్ కార్యాలయానికి పెట్రోలు డబ్బాతో వచ్చిన బాధితులు


వృద్ధులను బయటకు తీసుకెళ్తున్న భద్రతా సిబ్బంది

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి బాధితులు పెట్రోలు డబ్బాతో రావడంతో కార్యాలయంలో కలకలం రేగింది. కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నెపల్లి మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన శీలం బాయక్క, శీలం పోషయ్య, శీలం కిష్టయ్యకు చెందిన టేకులపల్లి గ్రామశివారులోని 11 ఎకరాల భూమిని పింఛన్ ఇప్పిస్తానని చెప్పి శీలం శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకున్నాడని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ భూమి తమకు చెందాల్సినది కాగా శీలం కిష్టయ్య కొడుకైన శీలం శ్రీనివాస్ దొంగ పట్టా చేసుకున్నాడని బాధితులు కలెక్టర్, ఆర్డీవోలకు మొర పెట్టుకున్నారు.

శ్రీనివాస్‌పై ఈ విషయంలో చీటింగ్ కేసు కూడా నమోదైందని తెలిపారు. తమ భూమి తమకు ఇప్పించాలని కలెక్టర్‌ను వేడుకున్నాడు. శ్రీనివాస్ మంచిర్యాల పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడని, మమ్మల్ని మోసం చేసిన శ్రీనివాస్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలని వేడుకున్నారు. కొన్నిరోజులుగా వృద్ధులమైన తాము అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందించడం లేదని ఆత్మహత్యే శరణ్యమని పేర్కొంటూ వెంట తెచ్చుకున్న పెట్రోలు డబ్బాను బయటకు తీశారు. దీంతో అప్రమత్త మైన భద్రతా సిబ్బంది పెట్రోలు డబ్బాను లాక్కున్నారు. పూర్తిస్థాయి లో విచారణ చేపట్టి న్యాయం చేస్తానని బాధితులకు బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ హామీ ఇచ్చారు. కలెక్టర్ స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

పాలిటెక్నిక్‌లో స్పాట్ కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, ఆగస్టు 12: సీసీసీలోని సింగరేణి పాలిటెక్నిక్‌లో సోమవారం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించారు. పలు ఏరియాలకు చెందిన విద్యార్థులు హాజరై సీట్లు పొందారు. మొత్తం 107 సీట్లకుగాను 69 సీట్లు భర్తీ చేసినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హామీలను అమలు చేయాలని ధర్నా

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయం ముందు సీపీఐఎంఎల్‌మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నందిరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి కుటుంబానికి మూడెకరాలు అందించాలన్నారు. హామీలు అమలుచేయకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, నాయకులు బాపురావు, ఆదిలక్ష్మి, రమాదేవి, వైశాలి, లక్ష్మి, స్వరూప, రాజేందర్, పార్వతి, సుశీల, మొండక్క, చంద్రకళ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రతతోనే ఆరోగ్యం

దండేపల్లి,ఆగస్టు 12: వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ స్వచ్ఛదనం-పచ్చదనంపై కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం దండేపల్లి వారసంతలో కళాకారులు కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలందరు ప్రతి గ్రామాన్ని పచ్చదనం మార్చి గ్రామాలను పరిశుభ్రతగా ఉంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధిపై ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆటపాటలతో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీం లీడర్ లావుడ్యా రమేష్, కళాకారులు ముల్కల్ల మురళీ, పోషం, శ్రీనివాస్, కిష్టయ్య, సత్యనారాయణ, కృష్ణ, రవీందర్, నాగలక్ష్మి, సంధ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ


కోటపల్లిలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని సోమవారం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యకమంలో మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, జనరల్ సెక్రటరీ వాణిశ్రీ, గోమాస కమల, స్వప్నరాణి, తిరుమల, పద్మ, దీపరాణి, సరస్వతి, సరిత, వసంత, భారతి, పద్మ, స్రవంతి, రమ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌రావు ఆదేశాలతో పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య ఆధ్వర్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు ప్రతి ఇంటికి ఇవ్వాలనే ఉద్దేశం, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకు నేందుకుగాను కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి రామయ్య తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్, ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు శివకృష్ణ, పార్టీ కోశాధికారి కాశెట్టి రాకేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు దుర్గం నర్సింహులు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కొడిపె మహేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని మామిడిగట్టు గ్రామంలో సోమవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం పరిసరాలను పరిశుభ్రం చేశారు. విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీవీ దీక్షితులు, అక్కల రమేష్, జనార్ధన్, ప్రవీణ్, రాజ్‌కుమార్, మధు, మారుతి, గట్టయ్య, ప్రదీప్, రాహుల్, అశోక్‌కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

వాంకిడి, ఆగస్టు 12: పోస్టాఫీసు ద్వారా అందిస్తున్నసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కాగజ్‌నగర్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ సతీష్ అన్నారు. సోమవారం వాంకిడి మండలం చౌపన్ గూడగ్రామంలో డాక్‌చౌపాల్‌పై అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు సైతం కాలానికి అను గుణం మారుతూ దేశప్రజలకు ముఖ్యమైన ఆర్థిక సేవలతో మరింత చేరువైందన్నారు. కార్యక్రమం లో మేనేజర్‌సాగర్, పోస్టుమాస్టర్ అవినాష్, కార్యదర్శి, బీపీఎం రాజేష్, వెంకటకుమార్, లతీఫ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేయాలని ఆందోళన

కాసిపేట, ఆగస్టు 12: మండలంలోని కోనూరు పంచాయతీలో రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం తంగళ్లపల్లి రోడ్డుపై బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులను చేపడతామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు రోడ్డు పూర్తి కాలేదన్నారు.

వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇంకా రోడ్డు నిర్మాణం చేపట్టడంలేదన్నారు. వెంటనే కోనూరు నుంచి తంగళ్లపల్లికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేకుంటే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రసన్న, బాలరాజు,పెద్దపల్లి శంకర్, బాకి కిరణ్, విష్ణువర్దన్, తిరుపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నరహరి శర్మకు అయ్యప్ప సేవారత్న అవార్డు

మంచిర్యాల అర్బన్/ఏసీసీ ఆగస్టు 12: మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవకుడు, వేద పండితులు సంగనభట్ల నరహరి శర్మకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) సౌత్ ఇండియా అయ్యప్ప సేవారత్న అవార్డుతో గౌరవం కల్పించింది. ఈ నెల 11వ తేదీన తమిళనాడు కాంచీపురంలో ఏబీఏపీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయనకు అవార్డును ప్రధానం చేశారు. దక్షిణ భారతదేశంలో 18 మందినిని సేవకులను ఎంపిక చేయగా అందులో నరహరి శర్మ ఒకరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవారత్న అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్ రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ అధ్యక్షులు టీవీ పుల్లం రాజు, సెక్రటరి కర్క సిద్దు, మూడ శ్రీనివాస్, నేషనల్ సెక్రటరి సిరిశెట్టి రాజేష్, కార్యవర్గ సభ్యుడు కొండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఆయుష్ వైద్యశిబిరం

బెల్లంపల్లి(తాండూర్) ఆగస్టు 12: తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఆయూష్ ఆధ్వర్యంలో 50 సంవత్సరాల పై బడిన వారికి వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని వైద్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోకాళ్ల నొప్పులు, రక్తపోటు,మధుమేహం తదితర సమస్యలకు ఉచితంగా చికిత్స చేయడం జరుగుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

స్థలం పరిశీలన

జైపూర్, ఆగస్టు 12: జైపూర్ పంచాయతీలో నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం కోసం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న స్థలాన్ని ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ వనజారెడ్డి సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతి బాపురావు, అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు లిస్టు తయారీపై అవగాహన

కాసిపేట, ఆగస్టు 12: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా తయారీపై పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఎంపీవో సఫ్దర్ ఆలీ వార్డుల వారీగా ఓటరు జాబితాపై సూచనలు చేశారు. మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో పంచాయతీల వారీగా ఓటరు జాబితా తయారు చేసి వార్డుల వారీగా విబజించాలని సూచించారు. దీనిపై ప్రతి కార్యదర్శి మెర్జింగ్ స్టేట్‌మెంట్ వెంటనే అందించాలని సూచించారు. సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

బెల్లంపల్లి, ఆగస్టు 12 : హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందూ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని దుకాణాలు తిరుగుతూ బంద్‌కు సహకరించాలని దుకాణాల యాజమానులను కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై , హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బంద్ చేపట్టడం జరిగిందన్నారు. బంద్‌కు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యాకాండకు నిరసనగా రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ బంద్‌కు భారతీయ జనతా పార్టీ మరియు హిందూ ఐక్య సంఘాల వేదిక పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార సంఘాలు, హోటల్లు, ఆటో యూనియన్, రామకృష్ణాపూర్, గద్దెరాగడి లోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛందంగా సంహకరించి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా సంఘీభావంగా బంద్ పాటించాలని కోరారు.

200వ రోజు నిత్య జనగణమన గీతాలాపన

బెల్లంపల్లి, ఆగస్టు 12: పట్టణంలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీసు శాఖ వారి సహకారంతో నిర్వహిస్తున్న నిత్య జనగణ మనజాతీయ గీతాలాపన కార్యక్రమం సోమవారంకు 200 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ప్రజల్లో దేశ భక్తిని సమైక్యతా భావాన్ని పెంపొందించేందుకు జాతీయ గీతాన్ని గౌరవించాలనే ఉద్దేశ్యంతో జనవరి 26న గణతంత్ర దినో త్సవం సందర్భంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో షఫీ, ఆలీబాయ్, కొండబాబు, సతీష్, జనహిత సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్

రామకృష్ణాపూర్, ఆగస్టు 12: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తొమ్మిదిమంది లబ్ధిదారులకు మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కల ఆద్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ కార్యదర్శి పిన్నంటి రఘునాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజు, వైస్ చైర్‌పర్సన్ ఎర్రం సాగర్‌రెడ్డి, కౌన్సిలర్ పొలం సత్యం, నాయకులు మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం, బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్, సునీత, పుష్ప, శారద, కమల, రాజేశ్వరి పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలి

నెన్నెల, ఆగస్టు 11: తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మణిరామ్‌సింగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయడు ఆదేశాల మేరకు జిల్లా, మండల, నూతన కమిటీలను ఎన్నుకుంటున్నామన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు కృషి చేయాలని సూచించారు. ఠాకూర్ గణేష్‌సింగ్, లింగంపల్లి రాజు, బోయ శంకర్, అబ్బార్ల సాయి, శనిగారపు లింగయ్యలను అడ్‌హక్ కమిటీగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డల నారాయణ, జిల్లా కార్యదర్శి జీవరత్నం, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొల్ల మల్లయ్య పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

జైపూర్, ఆగస్టు 12: ఐకే ఓసీపీ ప్రాజెక్టు అధికారిగా ఏవీ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌అండ్‌పీసీ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ శాలువాలతో ఏవీ రెడ్డిని సన్మానించారు. గతంలో ఆర్కే 5 గ్రూపు ఏజెంటుగా పనిచేసిన ఏవీ రెడ్డి పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమేదారు కనకయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా

మందమర్రి టౌన్, ఆగస్టు 12: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు జయశంకర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవిందర్ మాట్లడుతూ మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని, తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేకే 2, కేకే 3, ఫిల్టర్ బెడ్ ఏరియాల్లో శ్మశానవాటిక నిర్మించడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 24వ వార్డులో తాగునీటి సమస్యను తీర్చాలని, అసంపూర్తిగా ఉన్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లైటింగ్ అమర్చాలని కోరారు. ట్యాంక్‌బండ్‌పై ప్రజారోగ్యం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, స్టేషన్ రోడ్డు నుంచి సినిమా హాల్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి గంప శంకరయ్య దుకాణం వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని, అన్ని వార్డుల్లో కుక్కల బెడద అధికమైందని, వాటి భారీ నుంచి ప్రజలను రక్షించాలని, డ్రైనేజీలను శుభ్రం చేసి దోమల మందులను చల్లాలని పేర్కొన్నారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేడిపెల్లి సంపత్, రాజశేఖర్, బట్టు రాజ్ కుమార్, రాజనర్సు, పల్లె నర్సింహులు, తోట సురేందర్, బండారి సూరిబాబు, అబ్బాస్, ఈశ్వర్, మేడిపెల్లి మల్లేష్, సీపెల్లి సాగర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మందమర్రిరూరల్, ఆగస్టు 12: మండలంలో మంగళవారం పాలచెట్టు సమీపంలోని సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తున్నందున ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రాజశేఖర్, ఏఈ జయకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సారంగపల్లి, చిర్రకుంట, శంకర్‌పల్లి, పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

కూలిన ఇంటి గోడ

వేమనపల్లి, ఆగస్టు 12 : మండలంలోని దస్నాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మోర్ల జోగయ్యకు చెందిన ఇంటి గోడ కూలిపోయింది. వర్షానికి నానిన గోడ ఒక్కసారిగా కూలిపోయింది.ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలిన బాధితుడు కోరాడు.

ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

మందమర్రిటౌన్, ఆగస్టు 12: మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం జిల్లాస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎంపికైన క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. నిజామాబాద్‌లో ఈ నెల 16,171,8 తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో గెలవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ రఘునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్, శ్రీకాంత్, ఆర్గనైజర్ గాలిపెల్లి సురేందర్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావలంటీర్లను నియమించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 12: బదిలీ పొందిన ఎస్‌జీటీలను రిలీవ్ చేసి వారి స్థానంలో విద్యావలంటీర్లను నియమించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆసంపెల్లి రమేష్ అన్నారు. మండలంలో సోమవారం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలన్నారు. పీఆర్‌సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, కార్యదర్శి విజయ్, ఆంజనేయులు, సరిత, తదితరులు పాల్గొన్నారు.

కేపెల్ మహేంద్ర చిరస్మరణీయుడు

శ్రీరాంపూర్, ఆగస్టు 12: ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడిగా పనిచేసిన కేఎల్ మహేంద్ర చిరస్మరణీయుడని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. సీతారామయ్య అన్నారు. కెఎల్ మహేంద్ర 17వ వర్ధంతిని సీసీసీలోని నర్సయ్య భవన్‌లో సోమవారం నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సీతారామయ్య మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడిన నేత కేఎల్ మహేంద్ర అని కొనియాడారు. ఆయన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యకు సైతం నేతృత్వం వహించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలి

ఏసీసీ, ఆగస్టు 12: నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డేగ సత్యం, పింగళి సంపత్‌రెడ్డి అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి కీలకమైందని, పవిత్రమైన వృత్తిని కొంతమంది నకిలీ విలేకరులు అక్రమ వసూళ్లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పేపరు, సంస్థల పేర్లు చెప్పుకుంటూ అక్రమవసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. మీడియా జర్నలిస్టుల పేర్లు వాడుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్యని ర్వహణ కార్యదర్శులు దేవరాజ్, దబ్బెట తిరుపతి, కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎనగందుల సత్యం, ఉదయ్‌కుమార్, సభ్యులు రమేష్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

● నకిలీ విలేకరులపై చర్యలు

నకిలీ విలేకరుల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. సోమవారం డీసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది జర్నలిస్టుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విలేకరులమని చెబుతూ విద్యా సంస్థలకు, ఇతర సంస్థలకు ఫోన్‌లు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిని ఉపేక్షించబోమన్నారు. అనర్హులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

జన్నారం: మండలంలోని నకిలీ జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జన్నారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య సోమవారం ఎస్ఐ రాజవర్ధన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారంలోని ప్రైవేటు స్కూల్ కరెస్పాండెంట్‌ను ఓ దినపత్రిక మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్‌ను అంటూ ఫోన్‌లో డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లేష్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు పవన్‌కుమార్, సత్యం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరిపై కేసు నమోదు

జన్నారం: మండల కేంద్రంలో ఓ పాఠశాల కరెస్పాండెంట్ శ్రీరాముల మధుసూదన్‌ను ఓ పత్రిక వార్షికోత్సవమంటూ ప్రకటన కోసం రూ. 5 వేలు కావాలని డబ్బులు డిమాండ్ చేసిన నకిలీ విలేకరి తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. పత్రికకు ప్రకటన ఇవ్వాలని ఇబ్బందులు పెట్టాడని తెలిపారు. అతను ఎవరని ఆరా తీయడంతో నకిలీ విలేకరి అని తేలిందన్నారు. కరెస్పాండెంట్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

ఏసీసీ: రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం మందమర్రిలో నిర్వహించిన పోటీల్లో ఎండీ అస్రఫ్, అభిలాష్, ప్రణయ్‌లు బంగారు పతకాలు సాధించగా శ్రీసాయి హర్షిత్, శాంతికుమార్, మాన్‌చందన్ వెండి పతకాలు సాధించారు. గ్రూప్ బీలో కటాస్ విభాగంలో తేజ్ ప్రకాష్ కాంస్య పతకం, జష్మనత్ వెండి పతకం సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్‌లు లక్ష్మణ్, ప్రసాద్, సంపత్‌లు అభినందించారు.

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయుల కొరత తీర్చాలని గ్రామస్థులు కోరారు. సోమవారం దండేపల్లిలో స్థానిక ఎంఆర్‌సి కార్యలయంలో గ్రామస్థులు ఎంఐసీ నగేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పాఠశాలోని 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు సుమారు 62 మంది విద్యార్థులు ఉన్నారని, కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు సరైన విద్యాబోధన అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెల్గనూర్ గ్రామస్థులు చుంచు లక్ష్మీనారాయణ, గోపతి రాజయ్య, గౌరిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

- పుస్తక పఠనంతో విద్యార్థులల్లో మేధాశక్తి పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న అన్నారు. జాతీయ గ్రంథాలయ దినోత్సవం పురష్కరించుకొని గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తక ప్రదర్శర చేపట్టారు. భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడిన దండేపల్లి లిటరసీ ఫెసిలేటర్ మహేష్‌ను పాఠశాల తరుపున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయురాలు కల్పన, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, విద్యారుత్థిలు పాల్గొన్నారు.

- ప్రతీ సోమవారం దండేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపిడివో జేఆర్ ప్రసాద్‌లు కోరారు. ప్రజలు సమస్యల పరిష్కరం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పకుండా మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఎలాంటి వినతులు రాలేదు.

మంచిర్యాల అర్బన్: పట్టణంలోని సీఎంఆర్ షాపు వద్ద గల సుచిత్ర ఇన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గర్మిళ్ల లయన్స్ క్లబ్, హెల్పింగ్ హ్యాండ్స్ మంచిర్యాల సీసీహెచ్ఎస్ 1992 సహకారంతో జిల్లా ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్‌లోని ఉదార నేత్ర వైద్యశాల వైద్యుడు డాక్టర్ భాస్కర్ మదేకర్ 200 మందికి పరీక్షలు చేసి 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరంగా గుర్తించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చైర్మన్ కొండా సురేష్, రాష్ట్ర ఆటో ప్రణాళిక సంఘం, గర్మిళ్ల లయన్స్‌క్లబ్ డైరెక్టర్ గాజుల ముఖేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజేష్ ఆధ్వర్యంలో సుంపుటం పంచాయతీ పరిధిలోని జాజులపేటలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. జ్వరపీడితుల రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రాజారెడ్డి, సూపర్ వైజర్ అపరంజి, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, ఏఎన్ఎం రాజ్యలక్ష్మీ, ఆశా శారద పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన పోరిశెట్టి అంజన్న అనే విద్యార్థికి దహెగా మండలానికి చెందిన ఎరగటి రాములు, కన్నెపల్లి మండలానికి చెందిన మాడే వెంకటేష్, కర్పెత భీమయ్య రూ. 4 వేల ఆర్థిక సహాయం అందించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నివాళులు



ఆసిఫాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్/బెజ్జూరు/వాంకిడి/రెబ్బెన/జైనూర్, ఆగస్టు 12: ఆసిఫాబాద్ పట్టణంలో, మండలాల్లోని ఎమ్మార్సీల్లో తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగులు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తూ మరణించిన ఉద్యోగులకు నివాళులు అర్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని రెబ్బెనలో మండల సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేముల సత్యనారాయణ డిమాండ్ చేశారు. అనంతరం వివిధ సమస్యలపై ఎంఈవో వెంకటేశ్వరస్వామికి, రెబ్బెన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయరాణికి వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు నగేష్,సంతోష్, వెంకటరమణ, అనూప్, బెజ్జూరులో ఎస్‌వో, సీఆర్పీలు, సిబ్బంది, వాంకిడిలో సందీప్, శృతిక, తిరుమల, శైలజ, వెంకటేష్, సునీల్, విజయబాబు, ఊర్మిళ, కవిత, గిర్మాజీ, సాయి, ఖలీముద్దీన్, రెబ్బెనలో ఎం దేవేందర్, ఎం రాజేష్, ఆర్‌మహేష్, సీసీవోఎం భాగ్యలక్ష్మి, జైనూరులో సమగ్ర శిక్ష కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ తుకారాం, సుమలత, సంధ్యారాణి, ప్రధానకార్యదర్శి రాథోడ్ రవిందర్, ఉపాధ్యక్షులు కె సంగీత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

చింతలమానేపల్లి, ఆగస్టు 12: మండలంలోని బారెగూడ గ్రామానికి చెందిన నికోడే గణేష్(23) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గణేష్ కొన్నిరోజులుగా మద్యానికి బానిసై తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇంట్లో ఉన్న గుర్తుతెలియని పురుగులు మందుతాగి అపస్మారక స్థితికి వెళ్లి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మృతుడి తండ్రిభీంరావు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

లింగాపూర్ పిక్లతండాలో ఒకరు..

లింగాపూర్, ఆగస్టు 12: మండలంలోని పిక్లా తండా గ్రామానికి చెందిన మాలోత్ బాలు(74) ఆదివారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం..బాలు కొద్దిరోజులుగా మద్యానికి బానిసయ్యాడు. తరచుగాభార్యతో గొడవపడుతుండే వాడు. ఈక్రమంలో ఆదివారం తాగినమైకంలో పురుగు మందు తాగి ఆత్మహత్యం చేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అతడిని ఆదిలాబాద్ రిమ్స్‌ఆసుపత్రికి తరలించారు. అక్కడచికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

నేడు రైతులకు సాగుపై అవగాహన

బెజ్జూరు/కౌటాల, ఆగస్టు 12: బెజ్జూరు, కౌటాల మండల కేంద్రాల్లోని రైతు వేదికలో మంగళవారం రైతులకు మొక్కజొన్న, చిరుధాన్యాల పంటల సాగులో యజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని ఏవోలు రాజులనాయుడు, రాజేష్ అన్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న అఖండ హరినామ సంకీర్తన

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 12: కాగజ్‌నగర్ పట్టణంలోని రాజస్థాన్‌భవన్‌లో నిర్వహిస్తున్న అఖండ హరినామ సంకీర్తన, భజన కార్యక్రమం సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఈనెల 8న ప్రారంభమైన ఈ కార్యక్రమం 15న ముగుస్తుందన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితా సిద్ధం చేయాలి

● అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఆగస్టు 12: పంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతితో కలిసి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో ఉపయోగించిన ఓటరు జాబితాను అనుసరించి గ్రామపంచాయతి ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. ఒకే కుటుంబంలో గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా జాబితాను తయారు చేయాలన్నారు. మహిళలు, పురుషులు, ఇతర ఓటర్లను గుర్తించి ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాను వార్డులలో, పంచాయతీల్లో ప్రచురించాలని పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టమైన జాబితాను రూపొందించేలా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. సమావేశంలో అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా అభియాన్



కాగజ్‌నగర్‌లో ర్యాలీలో నాయకులు, సభ్యులు

కాగజ్‌నగర్ , ఆగస్టు 12: కాగజ్‌నగర్ పట్టణంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి మాట్లాడుతూ ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముత్తు అశోక్, రమేష్, ఈర్లవిశ్వేశ్వర్‌రావు, శివ, సిందం శ్రీనివాస్, అశోక్, ప్రణయ్‌తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండలకేంద్రంలో సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్‌నాయకుడు పాల్వాయి సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆగస్టు15న తమ ఇంటిపై జాతీయపతాకాన్ని ఎగురవేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, కాంతారావు, పురుషోత్తం, హరీష్, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, శంకర్, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి గ్రీవెన్స్

మందమర్రిటౌన్, ఆగస్టు 12: సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ దోహదపడుతుందని సింగరేణి డైరెక్టర్(పా) శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు హాజరై ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సర్వీసులోఉన్న ఉద్యోగులు గ్రీవెన్స్‌లో దరఖాస్తులు అందించడం ద్వారావాటిని పరిష్కరిస్తామన్నారు. వృత్తిపరమైన ఎలాంటిసమస్యలున్నా రాతపూర్వకంగా అందజేస్తే త్వరగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీఎం దేవేందర్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏజీఎం ఈఅండ్‌ఎం నాగరాజు, ఐఈడీ రాజన్న,పీఎం శ్యాంసుందర్, ఆర్కే ఓసీపీ ప్రాజెక్టు అధికారి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 12: మాదక ద్రవ్యాలతో జరిగే అనర్థాలపై స్థానికడిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నరసింహం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు వాటివలన కలిగేనష్టాలను ప్రతీవిద్యార్థి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

సంక్షిప్త సమాచారం..

వాంకిడి ఎస్సైగా ప్రశాంత్

వాంకిడి: వాంకిడి ఎస్సైగా ప్రశాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సాగర్ జైనూరుకు బదిలీకాగా మంచిర్యాలనుంచి ప్రశాంత్ వాంకిడికి బదిలీపై వచ్చారు.

సిర్పూర్(యు)ఎస్సైగా రామకృష్ణారావు

సిర్పూర్(యు): సిర్పూర్(యు)ఎస్సైగా రామకృష్ణారావు సోమవారం బాధ్యతలు సీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన మాధవ్ బదిలీకావడంతో ఆయన స్థానంలో రామకృష్ణారావు నియమితులయ్యారు.

సీఐకి సన్మానం

జైనూర్: జైనూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ను సోమవారం ఆదివాసీసంఘాల నాయకులు మేస్రాం షేకు,మనోహర్,మారుతి,నీలకంఠ్ ఘనంగా సన్మానించారు.

శివాలయంలో పూజలు

బెజ్జూరు: మండలకేంద్రంలోని శివాలయంలో శ్రావణ సోమవారం పురస్కరించుకుని దేవాంగ సంఘం మండలాధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో సభ్యులు శ్యాంసుందర్, రాజమౌళి, రవి, తదితరులు పూజలు నిర్వహించారు.

పాఠశాలను సందర్శించిన నోడల్ ఆఫీసర్

కౌటాల: మండలంలోని గుండాయిపేట కాంప్లెక్స్‌పరిధిలోని వీర్దండిఎంపీయూపీఎస్ పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ హన్మంతు సోమవారం సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

సిర్పూర్(టి): మండలకేంద్రంలోని బాలికలగురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్‌క్రైంలకు గురైతే వెంటనే షీటీంలను సంప్రదించాలని సభ్యురాలు రమాదేవి సూచించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి'

కాగజ్‌నగర్: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి తెలిపారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ విద్యావిధానం పేద విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉందన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

సిర్పూర్(టి): మండలం నుంచి మహారాష్ట్రకు వెళ్లే రోడ్డు ఇటీవలకురిసిన వర్షానికిగుంతల మయంకావడంతో మాజీవార్డుసభ్యుడు ఇప్పతుస్వేస్‌మరమ్మతు చేయించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలోని మార్కెట్‌లో సోమవారం సీజనల్‌వ్యాధులపై కళాజాతా ప్రదర్శణ నిర్వహించారు.కార్యక్రమంలోకళాకారులు మోహన్‌నాయక్, సోమశేఖర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

తిర్యాణి: మండలంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. 30సంవత్సరాలుగా మాదిగల రిజర్వేషన్ కోసం పోరాడివిజయాన్నిసాధించిన మాదిగవీరుడు కృష్ణ మాదిగకు మండలమాదిగలతరపున కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

వాంకిడి: మండలంలోని ఆర్లి,నవేదరి,చుచుపల్లి, కొలాంగూడ, దొడ్డిగూడ ఆశ్రమస్కూల్స్, వాంకిడి బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

పరందోళిలో పులి సంచారం

కెరమెరి: మండలంలోని పరందోళి ప్రాంతంలో పులి తిరుగుతోందని అప్రమత్తంగా ఉండాలని సోమవారం కెరమెరి అటవీరేంజ్ అధికారి మజారుద్దీన్ గ్రామస్థులకు తెలిపారు. ఆయన వెంట అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.



పంటల సాగులో మోతాదుకు మించిన ఎరువులు, పురుగుల మందులు వినియోగించవద్దని వ్యవసాయ అధికారులు తరచూ సూచిస్తున్నా రైతులు పాటించడం లేదు. రసాయన ఎరువులు, పురుగుల మందులు విచక్షణా రహితంగా వినియోగిస్తున్నందున రైతులు ప్రతి సంవత్సరం పంటల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రసాయనాలు, ఎరువులు వాడకంవల్ల వేల రూపాయలు వృథా తప్ప ఎలాంటి లాభం లేదన్న విషయాన్ని రైతులు తెలుసుకోవడంలేదు.

మోతాదు మించితే విషమే!

- రసాయన ఎరువుల అతివాడకంతో అనర్థాలు
- విషతుల్యమవుతున్న ఆహారపదార్థాలు
- అప్రమత్తత అవసరమంటున్న వ్యవసాయ అధికారులు

వాంకిడి, ఆగస్టు 12: జిల్లాలో అన్నదాతలు తెల్ల బంగారాన్ని అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. భారీవర్షాలు కొంతమేర దెబ్బతీశాయి. ఈ కారణంగా పలు ప్రాంతాల్లో పత్తి మొక్కల ఎదుగుదల తగ్గిపోయింది. చీడపీడల బెడద కూడా అధికంగా ఆశించే ప్రమాదముంది. దీంతో రైతులు ఇప్పటి నుంచే రసాయనఎరువుల వాడకంపై దృష్టిపెడుతున్నారు. ముఖ్యంగా సీజన్‌కు అనుగుణంగా రైతులు వివిధరకాల పంటలు సాగుచేస్తారు. ఆయా పంటలను ఆశించే తెగుళ్లను నివారించేందుకు రైతులు విచ్చలవిడిగా ఎరువులు, పురుగుల మందులు వినియోగిస్తున్నారు. దీంతో రైతులపై అదనపు భారం పడుతోంది.

మార్కెట్లో వస్తున్న కొత్తరకం ఎరువులు, పురుగుల మందులను తక్కువ ధరలకు అందిస్తుండడంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. వివిధ రకాల కంపెనీల డీలర్లు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ఎరువులు, పురుగు మందులను అంటగడుతున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోకుండా మందులను వాడుతుండడంతో పురుగుల నివారణేమో గానీ ఉన్న పంటలను కోల్పోవాల్సిన దుస్థితి ఎదురవుతోంది.

రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకంతో ఆహార పదార్థాలు విషతుల్యమవుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నా.. రైతులు ఆ విధానానికి అలవాటు పడడం లేదు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు భూసార పరీక్షలు చేయించి ఆపై ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగిస్తే మేలు జరుగుతుంది.

జిల్లాలో సాగు చేస్తున్న పంటలు..

జిల్లాలో 4.6 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు చేస్తున్నారు. ఇందులో 3.5లక్షల ఎకరాలు పత్తి, 38,239 ఎకరాలు కంది, 59,212 ఎకరాలు వరి, 1700పెసర, 6089ఎకరాలు సోయ, 1773 ఎకరాలు ఇతర పంటలను రైతులు సాగు చేస్తున్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి..

మిలింద్, వ్యవసాయ అధికారి, వాంకిడి



పంటలపై పురుగుల మందులు పిచికారీ చేసే సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి. వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలి. ముఖ్యంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంలో ముందుస్తు సలహాలు తీసుకోవాలి. రైతులు ఇష్టానుసారంగా ఎరువులు, పురుగు మందుల వాడితే పంట దెబ్బతిని దిగుబడి తగ్గే అవకాశం ఉంది. పంటసాగుకు ముందు భూసార పరీక్షలు జరిపించుకుంటే మేలు జరుగుతుంది. ఇష్టానుసారంగా పురుగుల మందులు వాడి రైతులు ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. కొనుగోలు చేసిన క్రిమిసంహారక మందులకు రైతులు దుకాణ యజమానుల నుంచి తప్పసరిగా రశీదులు తీసుకోవాలి.

అవగాహన అవసరం..

చాలా మంది రైతులకు పురుగు మందుల వాడకంపై అవగాహన ఉండటంలేదు. స్థానిక ఫెర్టిలైజ్ డీలర్లు, వ్యాపారులు చెప్పే మందులనే పిచికారీ చేస్తున్నారు. ఒక్కో కంపెనీ తయారు చేసే మందు ప్రభావం ఒక్కోరకంగా ఉంటుంది. అవి పిచికారీ చేసే వ్యక్తిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ పురుగుకు ఏ మందు వాడాలో తెలియని పరిస్థితి ఉంది. పంటలపై పిచికారీ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియడం లేదు. కొన్ని రసాయన మందులు ఘాటైన వాసన కలిగి ఉంటే కొన్ని తేలికగా ఉంటాయి. రైతులు ఇవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు మందులను పిచికారీ చేసి ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు. పిచకారీ చేసిన మందు శరీంలోకి వెళ్తే నాడీ వ్యవస్థ, జీర్ణవ్యవస్థ దెబ్బతిని వాంతులు, తలనొప్పులు వచ్చి అపస్మారక స్థితికి చేరుకొని ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. మందులు పిచికారీ చేసే సమయంలో ముక్కుకు, నోటికి మాస్కులు ధరించాలి, చేతికి గ్లౌజులు వేసుకోవాలి, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కొన్న తరువాత భోజనం చేయాలి, వ్యవసాయ అధికారులు సూచనాలను పాటించాలి.

బాధ్యతాయుతంగా పనిచేయాలి: ఎస్పీ



ఎస్పీకి మొక్కను అందజేస్తున్న సీఐ రమేష్

ఆసిఫాబాద్, ఆగస్టు 12: క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐలు, ఎస్సైలు సోమవారం డీపీవో కార్యాల యంలో ఎస్పీనిమర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయాలని సూచించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐలు రమేష్, ఎం రమేష్, ఎస్సైలు నరేష్, సాగర్, రామకృష్ణారావు, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదులను పరిష్కరించాలి..

ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధప్రాంతాల నుంచివచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సీఐలతో ఫోన్‌ద్వారా మాట్లాడారు. సమస్య పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ వారి సమస్యల్ని పరిష్కరించుకోవాలన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డీవీశ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అత్యాశకుపోయి అనవసర లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్‌నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేసిగాని సైబర్‌క్రైం(https://www.cybercrime.gov.in)లో ఫిర్యాదు చేయాలని సూచించారు. నేరం జరిగినవెంటనే ఫిర్యాదు చేస్తే నష్టపోయిన సొమ్మును తిరిగి రికవరీచేసే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు న్నారు. పదిహేనురోజులుగా 30ఫోన్‌లను ట్రేస్‌చేశామని, ఇదిజిల్లా పోలీసుల పని తీరుకు మంచి నిదర్శణమన్నారు.

కలెక్టరేట్ ఎదుట మిషన్ భగీరథ కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ఆసిఫాబాద్, ఆగస్టు 12: పెండింగ్ లోఉన్న అయిదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టుకార్మికులు ధర్నా చేపట్టారు. అంతకు ముందు పట్టణంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీనిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయిదు నెలలుగా ఎల్అండ్‌టీ కంపెనీ యజమాన్యం వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రూ.26వేల వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోమధుకర్‌కు అందజేశారు. వీరికి ఐఎన్‌టీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో లోకేష్,లింగయ్య,రమేష్,శంకర్,బాలేష్,శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి



ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

వాంకిడి, ఆగస్టు 12: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని జిల్లావ్యవసాయాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మండ లకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు అమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తీసుకున్న ఎరువులు, క్రిమిసంహారక మందులకు వెంటనే రసీదులు ఇవ్వాలన్నారు. అనంతరం ఖమాన గ్రామంలో ఆయిల్‌పామ్‌చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఏవో మిలింద్‌కుమార్, ఏఈవోలు ఉన్నారు.

సెప్టెంబరు 9న జాతీయ లోక్‌అదాలత్

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 12: సెప్టెంబరు 9న జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా జడ్జీ ఎంవీ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పోలీసు స్టేషన్‌లో ఉన్న బ్యాంకింగ్, ప్రీ లిటిగేషన్, సివిల్, క్రిమినల్, ఎలక్ట్రికల్, భూ వివాదాలు, వివాహ కేసులు, వాహనకేసులు, చిట్‌ఫండ్స్ కేసులు పరిష్కారం కోసం లోక్‌అదాలత్ వినియో గించుకోవాలన్నారు. దీనికోసం ఈనెల24న పోలీసు ఉన్నతాధి కారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామన్నారు.

తిరుపతి బాలాజీని దర్శించుకున్న ఎమ్మెల్యే హరీష్ బాబు



తిరుమలలో ఎమ్మెల్యే హరీష్ బాబు

కాగజ్‌నగర్ , ఆగస్టు 12: తిరుపతిలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వరాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయనవెంట మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, నాయకులు హన్మంతరావు, తాళ్లపల్లి రమణరావు, చిలువేరు శ్యాంప్రసాద్, వ్యాపారి చిలువేరు ప్రవీణ్ తదితరులున్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు: ఎస్ఈ

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 12: జిల్లాలో విద్యుత్ వినియో గదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిస్టం స్ట్రెంతేనింగ్ వర్క్స్ పటిష్టపరిచినట్లు ఎస్ఈ వాసుదేవ్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయనమాట్లాడుతూ గడిచిన ఎనిమిదినెలల్లో కొత్తగా వివిధ సామర్థ్యంగల 76ట్రాన్స్‌ఫార్మర్‌లు పెట్టామన్నారు. తద్వారా ఓవర్ లోడింగ్ భారం తగ్గిందన్నారు. వదులుగా లైన్ ఉన్నచోట 619 మిడిల్స్ పోల్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. 54తక్కువ ఎత్తులో ఉన్నట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు ఎత్తుపెంచామన్నారు. పాత లైన్లను మార్చి కొత్తగా 39786మీటర్ల లైన్లను వేశామన్నారు. లోడ్‌పెరిగే అవకాశం ఉన్నచోట సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల సామర్థ్యం పెంచామని ఆ సామర్థ్యం 3.15ఎంవీఏ నుంచి 5ఎంవీఏకు పెంచామన్నారు. ఏబీ స్విచ్‌లు 40పెట్టామని తెలి పారు. నెట్‌వర్క్ వ్యవవస్థను మరింత బలో పేతం చేశామని వినియోగదారులకు ఎటువంటి సమస్యరాకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారుడి సేవే పరమావధిగా పని చేస్తున్నామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఆగస్టు 12: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ వేణు, ఆర్డీవో లోకేశ్వర్‌తో కలిసి అర్జీదారులనుంచి దర ఖాస్తులు స్వీకరించారు. జైనూరు మండలం పొచంలొద్ది గ్రామానికి చెందిన నూర్జన్‌కాసీం గృహజ్యోతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం ముఖ్దాంగూడ మాజీ సర్పంచ్ అంబదాస్ తమ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ పనులు ప్రారంభించాలని, ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్‌నగర్‌కు చెందిన నాగేష్ తాను మాజీనక్సలైట్‌గా 2004లో ఎస్పీ సమక్షంలో జన జీవన స్రవంతిలో కలిసి పోయాయని తనకు గొడవెల్లి శివారులో ప్రభుత్వ భూమిని చూపించారని, కానీ దానిని ఇతరులు సాగు చేసుకుంటున్నారని తనకు న్యాయం చేయాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పాతకాలనీకి చెందిన సతీష్ కుమార్ తనకు సదరం సర్టిఫికేట్ రెన్యూవల్ చేయాలని, బెజ్జూరు మండలం సులుగుపల్లికి చెందిన బక్కుబాయి తనభూమి చెరువు నిర్మాణంలో పోయిందని నష్టపరిహారం ఇప్పించాలని, సిర్పూర్(టి) మండలం లింబుగూడ గ్రామానికి చెందన లింగు తన భర్త పట్టాదారుగా ఉండి మరణించినందున రైతుబీమా అందజేయాలని దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం ఖిరిడి గ్రామానికి చెందిన లక్ష్మిబాయి తనపేరిట గల పట్టా భూమికి సంబంధించి రైతు రుణమాఫీ వర్తింపజేయాలని, కాగజ్‌నగర్ మండలం ఈసుగాం గ్రామానికి చెందిన తారా దాస్ తాను రక్తహీనత, దివ్యాంగత్వంతో బాధపడుతున్నాని తనకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.

నషాముక్త్ భారత్‌అభియాన్‌ను పకడ్బందీగా అమలు చేద్దాం..

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ విజయవంతానికి సమష్టిగా కృషిచేద్దామని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమశాఖాధికారి భాస్కర్‌తో కలిసి జిల్లా అధికారులతో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరం క్రీయాశీల భాగస్వాములం కావాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, నష్టాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించి ఏ ఒక్కరు మాదకద్రవ్యాల బారిన పడకుండా సమష్టిగా కృషి చేద్దామని అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు.

కాగజ్‌నగర్‌లో పర్యటించిన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్

- సమ్మె చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో చర్చలు



కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ రిజినల్ డైరెక్టర్ షాహీద్ మసూద్

కాగజ్‌నగర్ , ఆగస్టు 12: కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో సోమవారం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్(వరంగల్) షాహీద్ మసూద్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై ఆరా తీశారు. మున్సిపల్ కార్యాలయంలో 19రోజులుగా సమ్మె చేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల సంక్షేమ దృష్ట్యా సమ్మె విరమించాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నాలుగు నెలల జీతం, ఈఎస్ఐ, పీఎఫ్ కార్పొరేషన్లకు చెల్లించాల్సిన డబ్బులు విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ నెల రోజుల్లో పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే తామంతా మూకుమ్మడి రాజీనామా చేస్తామని సభా ముఖంగా ప్రకటించారు. అయితే నాలుగునెలల జీతాలు, పెండింగ్ బకాయి చెల్లించాకే సమ్మెను విరమిస్తామని కాంట్రాక్టుకార్మికులు తేల్చిచెప్పారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫిర్యాదు..

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేరుకొని మద్దతు పలికారు. అనంతరం డైరెక్టర్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, జీతంలోంచి కోత విధించిన డబ్బులు కార్పొరేషన్‌కు కట్టకపోవడం కేవలం అధికారులు తప్పిదంతోనే జరిగిందన్నారు.

గుండాయిపేటను సందర్శించిన జిల్లా అధికారులు

- ఆర్ఎంపీలపై ఆగ్రహం
- గ్రామంలో వైద్య శిబిరం.. రక్తనమునాల సేకరణ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాధికారి తుకారాం భట్

కౌటాల, ఆగస్టు 12: మండలంలోని గుండాయిపేట గ్రామాన్ని సోమవారం డీఎంహెచ్‌వో తుకారాంభట్, జిల్లాపంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్, ఆర్డీవో సురేష్‌బాబుతో కలిసి పరిశీలించారు. గుండాయిపేట గ్రామంలో ఒక్కరోజు వ్యవధిలోనే జ్వరంతో ఇద్దరు మృతిచెందడంతో గ్రామపంచాయతీలో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఆర్ఎంపీ, పీఎంపీలపై ఫిర్యాదులు ఉండడంతో తనిఖీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీలు స్థాయికిమించి వైద్యం చేస్తుండడంతో వారిపై మండిపడ్డారు. ఆర్ఎంపీ, పీఎంపీలు వెంటనే వైద్యంఆపివేయాలని, తాముచెప్పేవరకు వైద్యం చేయకూడదని ఆదేశించారు. గ్రామంలో ఉన్న మెడికల్‌షాపుల్లో తనిఖీలు చేపట్టగా అందులో ఉండాల్సిన వాటికన్నా అధికమోతాదులో స్టెరైడ్స్, అధిక మోతాదులో నొప్పి టాబెలెట్స్ ఉన్నట్లు గుర్తించారు. ఒక ఆర్ఎంపీ వద్ద నాలుగునెలల క్రితం కాలంచెల్లిన మందులు ఉండడాన్ని గుర్తించారు. అలాగేఆయుర్వేద, అలోపతి, హోమియోపతిమందులు ఉండడం కూడా చూసి ఆశ్చర్యపోయారు. ఈ మందులన్నీ ఎవరు ఇస్తారని అడుగగా తామే ఇస్తామని పేర్కొనడంతో ఆర్ఎంపీలు స్థాయినిమరిచి ఇష్టారీతినచికిత్సలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల మృతిచెందిన జాడెపూజ, కాళిదాస్ కుటుంబాలను పరామర్శించి కుటుంబసభ్యుల ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికలు ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

కార్మికులకు ఐఎన్టీయూసీ అండ

మందమర్రి టౌన్, ఆగస్టు 12: సింగరేణిలో కార్మికుల హక్కులసాధనకు రక్షణగా ఉన్నది ఐఎన్టీయూసీనేనని ఆ యూనియన్ సెంట్రల్‌కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య తెలిపారు. సోమవారం కేకే5 గనిపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెలిచిన ఏఐటీయూసీ కార్మికులకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఈనెల13న మందమర్రిలో జనక్‌ప్రసాద్ ఆత్మీయసన్మానం నిర్వహిస్తున్నామని, పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, సదయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్‌కు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 12: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7 గని మేనేజర్‌గా పనిచేసి పదోన్నతిపై ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్‌గా వచ్చిన ఎన్ శ్రీధర్‌ను బీఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీధర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో కేంద్రకార్యదర్శి రాగంరాజేందర్, ఏరియా కోశాధికారి గూడ శ్రీకాంత్, ఆర్కే5 పిట్‌కార్యదర్శి గోనెరామకృష్ణ, మంచాల రమేష్, కుమ్మరి చంద్రశేఖర్, కొల్లూరి కృష్ణ, గసిగంటి రమేష్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్అండ్‌పీసీ ఆధ్వర్యంలో..

ఎస్అండ్‌పీసీ ఆధ్వర్యంలో ఎన్ శ్రీధర్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ ఆధ్వర్యంలో పూలమొక్కను అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమేదారు కనకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: జీఎం

మందమర్రి టౌన్, ఆగస్టు 12: నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అధికారులు, ఉద్యోగులు అనే తేడాలేకుండా అందరూ అంకితభావంతో పనిచేయాలని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. సోమవారం ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఉద్యోగులు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు. రక్షణ సూత్రాలు పాటిం చాలని తెలిపారు. పనిస్థలాల్లో సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. ఏరియాలోని శాంతిఖని, కాసిపేట, కాసిపేట2, కేకే5తోపాటు కేకేఓసీ, ఆర్కేఓసీల్లో నిర్దేశించిన లక్ష్యాలకంటే అధనపు ఉత్పత్తి సాధించాలని తెలిపారు.

కేఎల్ మహేంద్ర ఆశయాలను కొనసాగిద్దాం



వర్ధంతి సభలో పాల్గొన్న నాయకులు

రెబ్బెన, ఆగస్టు 12: సీనియర్ కార్మిక నాయకుడు కేఎల్ మహేంద్ర ఆశయాలను కొనసాగిద్దామని ఏఐటీ యూసీ గోలేటిబ్రాంచ్ సెక్రెటరి ఎస్ తిరుపతి అన్నారు. సోమవారం కెఎల్ మహేంద్ర17వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడారు. సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి కార్మికులు ఇప్పుడు అనుభవిస్తున్న లాభాల్లో వాటాను ప్రభుత్వంనుంచి ఇప్పించిన ఘనత కేఎల్ మహేంద్రకే దక్కిందన్నారు. కార్యక్రమంలో గోలేటిబ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్యమొగిలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జగ్గయ్య,ఆనంద్,శేషు, కిరణ్‌బాబు చంద్రశేఖర్, సీపీఐ గోలేటి పట్టణకార్యదర్శి మారంశ్రీనివాస్ పాల్గొన్నారు.

జీఎంను సన్మానించిన నాయకులు

మందమర్రి టౌన్, ఆగస్టు 12: మందమర్రి ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్‌ను సోమవారం ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సుదర్శన్, హెచ్ఎంఎస్ ఏరియాఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్, పార్వతి రాజిరెడ్డి, వెల్దిసుదర్శన్, సంతోష, నవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీనివాస్‌ను సోమవారం ఏఐటీయూసీ గోలేటిబ్రాంచ్ కార్యదర్శిఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్యమొగిలి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ఎస్ఓటు జీఎం రాజమల్లు, ఏజీఎం బీంరావును కూడా సన్మానించారు. కార్యక్రమంలో గోలేటిబ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు బి జగ్గయ్య, శేషు, ఆనంద్, కిరణ్‌బాబు, మీసా చంద్రశేఖర్, ఖైరిగూడ పిట్‌సెక్రెటరీ మారం శ్రీనివాస్, రామయ్య, అశోక్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.